క్లుప్తంగా

నియామకం



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని మీదికొండ గ్రామానికి చెందిన కాయితాల రంజిత్ బీజేపీ సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా నియామకమయ్యారు. ఈ మేరకు పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పెద్దగోని రాజుగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ కేంద్రంలో సోమవారం రంజిత్ విలేకర్లతో మాట్లాడారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి శాయశక్తులా పనిచేస్తానన్నారు.

పరామర్శ



లింగాలఘణపురం: మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కారంపురి శ్రీనువాసు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, సోమవారం కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనువాసు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

చర్య తీసుకోవాలి



బచ్చన్నపేట: మండలంలోని కొన్నెలో బీడీ కార్మికుల ప్లాట్లలో అక్రమంగా హద్దు రాళ్లను తొలగించిన వారిపై చర్య తీసుకోవాలని 95 మంది బీడీ కార్మికులు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని కోరారు. ఈ మేరకు సోమవారం చేర్యాల పట్టణంలో ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలు విన్నవించారు. ఎంపీటీసీ మల్లు నర్సవ్వ, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్, నాయకులు మల్ల సిద్దిరాములు, శివకుమార్, ఇస్తారి పలువురు ఉన్నారు.

ఆటోపై పడిన చెట్టు కొమ్మ

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక బస్టాండ్ సమీపాన అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న ఆటోస్టాండ్‌లో ప్రయాణికులతో ఉన్న ఆటోపై ఒక పెద్ద చెట్టు కొమ్మ పడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానిక బస్టాండ్ ఆవరణలో ఉన్న పెద్ద చెట్టు కొమ్మలు ప్రమాదకరంగా ఉన్నాయని పలుమార్లు ప్రయాణికులు విన్నవించినా ఆర్టీసీ అధికారులకు పట్టడం లేదు. రోజూ మాదిరిగానే ఘన్‌పూర్ నుంచి జఫర్‌గఢ్‌కు వెళ్లే ఆటో ప్రయాణికులతో వెళ్తుండగా ఒక్కసారిగా చెట్టు కొమ్మ విరిగి ఆటోపై పడింది. కాగా, ఆ సమయంలో అందరూ ఆటోలో ఉండటంతో ఎలాంటి గాయాలు కాలేదు.

ఊరూరా 'బలగం' ప్రదర్శన



దేవరుప్పుల: మానవీయ రక్త సంబంధాలను విస్మరిస్తున్న తరుణంలో కుటుంబ విలువలు తెలిసేలా చిత్రీకరించిన బలగం సినిమాను బీఆర్‌ఎస్ నాయకులు ఊరూరా ఉచితంగా ప్రదర్శింపజేస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి మున్పహాడ్‌లో పల్ల సుందర్ రామిరెడ్డి, కోలుకొండలో బీఆర్‌ఎస్ యువజన జిల్లా నాయకుడు కోత ప్రవీణ్ ఆధ్వర్యంలో బలగం సినిమాను ప్రదర్శించారు.

అర్హులకే 'డబుల్' ఇళ్లు కేటాయించాలి

లింగాలఘణపురం: అర్హులైన పేదలకే డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కరుణాకర్ మాట్లాడారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు దేవదానం, జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, నాయకులు ఉప్పలయ్య, శంకరయ్య, అంజయ్య, శోభ, రవళి, రేణుక పాల్గొన్నారు.

అనాథకు చేయూత



నర్మెట: మండలంలోని లోక్యతండాకు చెందిన వెంకన్నకు చిన్నతనంలోనే తల్లిదండ్రులు మృతిచెందారు. నా అనేవారు లేకపోవడంతో ప్రభుత్వ వసతిగృహంలో ఉంటూ జనగామలో ఇంటర్ చదువుతున్నాడు. సెలవులు కావడంతో తండాకు చేరుకున్నాడు. ఈక్రమంలో సర్పంచ్ లకావత్ కిరణ్‌ద్వారా విషయం తెలుసుకున్న ఆకలి అందరిది గ్రూప్ సోమవారం తండాకు చేరుకుని వెంకన్నకు మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, దుస్తులను అందజేశారు. గ్రామస్తులు గ్రూప్ అడ్మిన్ చిన్నన్న, సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రమేష్, సారయ్య, రవిందర్, వెంకన్న, వంశి, ఇమ్రాన్ పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

స్టేషన్‌ఘన్‌పూర్: రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. రంజాన్ సందర్భంగా నిరుపేద ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే దుస్తుల పంపిణీ, ఇఫ్తార్‌విందు కార్యక్రమంలో భాగంగా డివిజన్ కేంద్రంలోని మాగార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నియోజకవర్గస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇఫ్తార్‌విందు నిర్వహణ కమిటీ చైర్మన్ ఎండీ.మహబూబ్‌పాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. తెలంగాణరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ముస్లీం మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నారన్నారు. అనంతరం ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లయిన దుస్తులను అందించి ముస్లింలతో కలిసి ఇఫ్తార్‌విందులో పాల్గొన్నారు. ఆర్‌డీఓ కృష్ణవేణి, ఏసీపీ రఘుచందర్, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, సీఐ రాఘువేందర్, ఆర్‌ఐలు అర్జున్, రవీందర్, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, రంజాన్‌ఇఫ్తార్ విందు నిర్వహణ కమిటీ చైర్మన్ ఎండీ.మహబూబ్ పాషా, ఎండీ.దస్తగిరి, ముస్లీం ఇమామ్‌లు, ముస్లీం పెద్దలు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



పేద ముస్లింలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తుంది

స్టేషన్‌ఘన్‌పూర్: రైతులు ఎవ్వరూ అధైర్యపడొద్దని, రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఘన్‌పూర్ నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ప్రారంభోత్సవాలు అంశంపై వివిధ మండలాలకు చెందిన వ్యవసాయశాఖ, ఐకేపీ అధికారులతో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే రాజయ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతు బాంధవుడిగా పనిచేస్తున్నారని, రైతులు పండించిన ధాన్యం చివరిగింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. డీఆర్‌డీఓ రాంరెడ్డి, ఘన్‌పూర్ వైఎస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ రవీందర్, ఆకుల కుమార్, ఏఓలు చంద్రస్‌కుమార్, పద్మ, దీప్తి, ఏపీఎంలు కవిత, సారయ్య, రమేష్, అనీత, సురేందర్, సుధ, శంకరయ్య పాల్గొన్నారు.

అభివృద్ధికి నిదర్శనమే జాతీయ అవార్డులు

లింగాలఘణపురం: తెలంగాణ అభివృద్ధికి నిదర్శనమే జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయితీలుగా 8 ఎంపిక కావడమే నిదర్శనమని ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. సోమవారం మండలంలోని నవాబుపేటలో రూ.21 లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ జయరాజేశ్వర్, జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి, ఎంపీటీసీ సిద్దు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గణపతి, నాయకులు నాగేందర్, భాగ్యలక్ష్మి, మార్కెట్ డైరెక్టర్ రాజు పాల్గొన్నారు. నాగారంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇదిలా ఉండగా నాగారం సర్పంచ్ బొట్ల భాస్కర్ అంతకు ముందే నాగారంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒకే గ్రామంలో రెండుసార్లు కంటి వెలుగు ప్రారంభించడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

పెంబర్తి ఈశ్వరమ్మకు జాతీయస్థాయి అవార్డు

జనగామ: జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన హస్తకళ కళాకారులు రగి ఈశ్వరమ్మకు తెలుగు రత్న అవార్డు లభించింది. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా జయహో భారతీయం సంస్థల ఆధ్వర్యంలో ఏపీ రాష్ట్రం తుమ్మలపల్లి క్షేత్రయ్య ఆడిటోరియంలో ఆదివారం రాత్రి జరిగిన సమావేశంలో జాతీయ స్థాయిలో వివిధ రంగాలోల అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న 30 మందికి ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు, ఐఏఎస్ ఆఫీసర్ సత్యనారాయణ చేతుల మీదుగా ఉగాది తెలుగు రత్న అవార్డులను అందించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి హస్తకళా నైపుణ్యంలో ప్రతిభ కనబరుస్తున్న ఈశ్వరమ్మ ఒక్కరికే ఈ అవకాశం దక్కడంపై గ్రామ సర్పంచ్ అంబాల ఆంజనేయులు, విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అయిలా సోమబ్రహ్మాచారి, ఎంపీటీసీ మూలరవి, హస్తకళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అయిలా సోమనరసింహచారి తదితరులు అభినందనలు తెలియజేశారు.



ఈశ్వరమ్మకు జాతీయ స్థాయి ఉగాది తెలుగు రత్న అవార్డు అందజేస్తున్న అతిథులు

పేదల పక్షపాతి కేసీఆర్

బచ్చన్నపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల పక్షపాతి అని, అందుకే అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నారని బీఆర్‌ఎస్ నాయకుడు బావండ్ల కృష్ణంరాజు అన్నారు. సోమవారం కట్కూర్‌లో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చొరవతో గుడ్ల లింగవ్వకు మంజూరైన రూ.60 వేలు, గుడ్ల ఐలయ్యకు రూ.44 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేదలకు పెద్ద జబ్బు వస్తే వైద్యం చేయించుకునే స్థోమత లేక చాలా మంది బాధపడుతూ ఉండేవారని, కానీ నేడు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే సౌకర్యం సీఎం కల్పించారని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను పేదల సంక్షేమార్థం సీఎం కేసీఆర్ ప్రవేశపెడతారని చెప్పారు. నాయకులు రాంబ్రహ్మం, పెంటయ్య, నర్సింహులు పలువురు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న కృష్ణంరాజు

తాళాలు పగులగొట్టి డబుల్ ఇళ్లలోకి ప్రవేశం

పాలకుర్తి టౌన్: గూడూరులో పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇళ్ల పూర్తయి రెండు ఏళ్ల పూర్తైన పంపిణీ చేయకపోడంతో సోమవారం పేదలు స్వాధీనం చేసుకున్నారు. గూడూరులో 70 ఇళ్లకు లబ్ధిదారుల ఎంపికలో జ్యాపం కావడంతో దరఖాస్తు చేసుకున్న పేదలు డబుల్ బెడ్రూం ఇళ్లకు ఉన్న తాళాలు పగులకొట్టి లోనికి వెళ్లారు. ఈ సందర్భంగా అక్రమంగా స్వాధీనం చేసుకొని ఇళ్లలోకి ప్రవేశించిన వారు వెంటనే ఖాళీ చేయాలని తహసీల్దార్ భూక్య పాల్‌సింగ్ అన్నారు. ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేదల జాబితాను వారం రోజుల్లోగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.



ఇళ్లలోకి ప్రవేశించిన లబ్ధిదారులు

ముస్లింలకు ఇఫ్తార్ విందు

బచ్చన్నపేట: మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పవిత్ర మాసంలో హిందువులు ముస్లింలకు ఇఫ్తార్ విందును ఇస్తారని చేర్యాల మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని లిమ్రా గార్డెన్‌లో ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఇచ్చారు. ముందుగా మసీద్‌లో ప్రత్యేక ప్రార్థనలను ముస్లింలతో కలిసి నిర్వహించారు. ఎంపీటీసీలు నల్లగోని పుష్ప, అల్వాల రాధ, ఎండి. మసూద్, నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి, నల్లగోని బాలకిషన్‌గౌడ్, ఎల్లయ్య, మోహన్‌రెడ్డి, అమృతరెడ్డి, క్రాంతి, ముస్లిం సోదరులు షంషీర్, గౌస్, యూసూఫ్, పాషా, ఖాజా, బషీర్, నిజాం, సలీం, అన్వర్, జహంగీర్, సర్వర్, షాబొద్దీన్, నయీం పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట: టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాలతో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జంగిటి అంజయ్య సోమవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఫరీదుల యాదయ్య, యాట క్రాంతికుమార్, ప్రెజ్ఞాపురం శ్రీధర్, కన్నెబోయిన రామకృష్ణ, సరాబు మధు, చెవుల రాజు, రాజేష్, ముస్లిం మతపెద్దలు, సోదరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రతాప్‌రెడ్డి

మీటర్లతోనే విద్యుత్ వాడుకోవాలి

- ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్

జఫర్‌గఢ్: మీటర్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ వాడుకోవాలని, మీటర్లు లేకుండా అక్రమంగా వినియోగిస్తే విద్యుత్ చౌర్యం కింద కేసులు నమోదు చేస్తామని ఎన్పీడీసీఎల్ జనగామ ఎస్ఈ వేణుమాధవ్ అన్నారు. తీగారం ఎస్సీ కాలనీలో విద్యుత్ మీటర్ల ఏర్పాటుకు సహకరించిన ప్రజాప్రతినిధులను ఆయన సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వినియోగదారులకు విద్యుత్ సంస్థ నెలకు 100 యూనిట్ల రాయితీ కల్పిస్తోందని, వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు మీటర్లు లేని ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు మీసేవా కేంద్రాల్లో రూ.1,050 చెల్లించి పొందాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ హుస్సేన్‌నాయక్, ఏడీఈ సత్యనారాయణ, ఏఈ విశ్వసాయితీ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్: మండలంలోని తొర్రూరు దళితవాడలో విద్యుత్ వినియోగదారులకు మీటర్ల ద్వారా కరెంటు వాడకంపై సబ్ డివిజన్ ఏడీఏ శ్రీధర్‌రావు అవగాహన కల్పించారు. ఏఈ రణధీర్, సబ్ ఇంజనీర్లు రామకృష్ణ, నిఖిల్‌రెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

సోమేశ్వర ఆలయ ఇన్‌చార్జ్ ఈఓగా లక్ష్మీప్రసన్న

పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ఇన్‌చార్జ్ ఈఓగా చిల్పూరు శ్రీబుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఈఓ బి. లక్ష్మీప్రసన్న సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పాలకుర్తి ఆలయ ఈఓగా విధులు నిర్వహించిన నండూరి రజనీకుమారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేశాపురం జగన్నాథపురం శ్రీకనకదుర్గ దేవాస్థానం (పెద్దమ్మగుడి) ఈఓగా బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్న నండూరి రజనీకుమారిని ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ, ధర్మకర్తలు, అర్చకులు, ఆలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి పేరుతో ఉన్న కాపర్ కాయిన్(లాకెట్) స్వామివారి శాలువాను ఆవిష్కరించారు.

కొనసాగుతున్న 'కంటివెలుగు'



పాలకుర్తి: కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు



కొడకండ్ల: శిబిరాన్ని ప్రారంభిస్తున్న సత్తమ్మ

పాలకుర్తి: కంటి వెలుగు శిబిరంలో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని వైద్యులు ఉషారాణి, సునీత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరం మండలంలోని ఈరవెన్నులో సోమవారం కొనసాగింది. ప్రజలకు వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి వెలుగు శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సునంద, మౌనిక, ఆప్తాలమిస్ట్ మణికుమార్, ఆశ వర్కర్లు పుష్ప, భాగ్య, మంజుల, అంగన్‌వాడీ టీచర్లు అరుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు దేశానికే ఆదర్శం

కొడకండ్ల : నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన చేస్తున్న సీఎం కేసీఆర్ అంధత్వ నివారణ కోసం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని జెడ్పీటీసీ సత్తమ్మ అన్నారు. సోమవారం రేగుల గ్రామంలో సర్పంచ్ కల్వాని వెంకట్‌రెడ్డితో కలిగి కంటివెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమస్యలున్న వారంతా ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేయించుకొవాలని, అవసరమైన వారికి అద్దాలు పంపిణీ చేస్తారన్నారు. ఎంపీటీసీ లక్ష్మీ, డాక్టర్ పేరం విజయవర్షిణి, సీహెచ్ఓ దయాకర్ పాల్గొన్నారు.

ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలి

జఫర్‌గఢ్: క్రీడాకారులు ఆటల్లో తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు కోరారు. రెడ్ స్టార్ అసోసియేషన్ గోపాలపురం, షాపల్లి ఆధ్వర్యంలో మండలంలోని షాపల్లిలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. ఈ సందర్భంగా ఆటల్లో గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. దేశంలో క్రీడలు, క్రీడాకారులకు మంచి గుర్తింపు ఉందన్నారు. అనంతరం కబడ్డీ పోటీల్లో ప్రథమ బహుమతి మహబుబాబాద్, ద్వితీయ బహుమతి భూపాలపల్లి, తృతీయ తొర్రూర్ తదితర జట్లు గెలుపొందాయి. ఈ జట్లకు ఆయన బహుమతులు అందజేశారు. పాలకుర్తి ఎస్సై శ్రీకాంత్, జఫర్‌గఢ్ ఎస్సై మాధవ్‌గౌడ్, సర్పంచ్ మండల అండాలు యాదగిరిగౌడ్‌తో పాటు క్రీడా నిర్వాహకులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రథమ స్థానంలో నిలిచిన మహబుబాబాద్ జట్టుకు బహుమతి అందజేస్తున్న ఏసీపీ

బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న మేనేజర్ గురుప్రీత్ సింగ్

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు సేవలను ఖాతాదారులు వినియోగించుకోవాలని బ్యాంకు మేనేజర్ గురుప్రీత్‌సింగ్ కోరారు. సోమవారం మండలంలోని వంగ సుదర్శన్‌రెడ్డి నగర్‌లో బ్యాంకు మిత్ర కోనేటి వాణిశ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామస్తులు బ్యాంకులో ఖాతాను తీసుకొని పొదుపును అలవాటు చేసుకోవాలని, స్వయం ఉపాధి పనులకు రుణాలను కూడా తీసుకోవచ్చునని తెలిపారు. రుణాలు తీసుకున్న వారు సకాలంలో వాయిదాలను చెల్లిస్తూ పెంచిన రుణాలను పొందుతూ ఇతరులకు రుణాలు అందించడానికి సహాయపడిన వారవుతారని తెలిపారు. సర్పంచ్ కోనేటి స్వామి, బ్యాంక్ అకౌంటెంట్ అశోక్, గ్రామస్తులు అన్వర్, నరేష్, రాజు, అనసూయ, కృష్ణవేణి, అన్నపూర్ణ, లక్ష్మి మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

రఘునాథపల్లి: మండలంలోని కోమళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1992–93 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన ఆనాటి బాల్య స్నేహితులు రెండు దశాబ్దాల తర్వాత అదే పాఠశాలకు సోమవారం చేరుకొని సమ్మేళన కార్యక్రమం చేపట్టారు. ఒకరికొకరు పలకరించుకొని పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. తమను విద్యా విద్యావంతులుగా తీర్చిదిద్ది ఎదుగుదలకు కారకులైన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాలకు బీరువా బహూకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రయాణికులు, బాటసారుల దాహాన్ని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు స్నేహ కార్పొరేషన్ అధ్యక్షుడు మాదారపు ధనుంజయ అన్నారు. మండలంలోని శివునిపల్లిలో ఆర్అండ్‌బీ అతిథిగృహం వద్ద స్థానిక స్నేహ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. స్నేహ కార్పొరేషన్ కార్యదర్శి వెంకట్రాంనర్సయ్య, కోశాధికారి రవీందర్, నిషా బినా పీనేకా సంఘ్ అధ్యక్షుడు ప్రభాకర్, రాంమోహన్, గౌరమ్మ ఉన్నారు.

సమావేశం వాయిదా

చిల్పూరు: ఎంపీపీ బొమ్మిశెట్టి సరితపై అవిశ్వాస ఎంపీటీసీలు 9 మంది విసిరిన సవాల్‌కు సోమవారం ఎంపీడీఓ పులుగు వేణుగోపాల్‌రెడ్డి లేకపోవడంతో శుక్రవారానికి వాయిదా పడింది. సోమవారం 9 మంది ఎంపీటీసీలు చిల్పూరుగుట్ట ఎల్లమ్మ ఆలయం వద్దకు చేరుకోగా ఎంపీపీ ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుంది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై వినయ్‌కుమార్ అక్కడికి చేరుకుని ప్రజాప్రతినిధులు గొడవలు పెట్టుకోవద్దని, తాను వెంట ఉంటానని కార్యాలయంలోనే చర్చ నిర్వహించుకోవాలని సూచించారు. దీంతో ఎంపీటీసీలు కార్యాలయం చేరుకున్నారు. ఎంపీపీతో పాటు భర్త బొమ్మిశెట్టి బాలరాజు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నిధుల విషయంలో ఎలాంటి అవకతవకలు జరిగినా తాను దేనికైనా సిద్ధమన్నారు. దీంతో వారు పూర్తి స్థాయిలో రికార్డులు చూపించాలని అందులో తేడాలు, అవకతవకలు లేకుంటే తాము కూడా ఎంపీటీసీలుగా తప్పుకుంటామన్నారు. వైస్ ఎంపీపీ భూక్య సరిత, ఎంపీటీసీలు కంకటి రవీందర్, ఉమసమ్మయ్య, జీడి ఝాన్సీ, ఎన్నకూస కుమార్, మారేపల్లి లలితాదేవి, పాశం శిరీష, అయిలమ్మ, మునిపల్లి సుధాకర్, నర్సింహులు, యాదగిరి పాల్గొన్నారు.



ఎంపీపీతో సమావేశమైన ఎంపీటీసీలు

రజకుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి

రఘునాథపల్లి: అన్ని రంగాల్లో వెనుకబడిన రజకుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎదునూరి గట్టేశం డిమాండ్ చేశారు. ఈనెల 29, 30 తేదీల్లో జిల్లా కేంద్రంలో నిర్వహించే రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడో మహాసభల వాల్ పోస్టర్లను ఆయన మండల కేంద్రంలో సంఘం నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు యామంకి శ్రీను, సారయ్య, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

జనగామ రూరల్: పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో మైలారం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఈనెల 29, 30 తేదీల్లో పట్టణంలో జరిగే రజకవృత్తిదారుల రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఎదునేరి మదర్, ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, గట్టేషం, నర్సింహ, ఎల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



జనగామ రూరల్: వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న రజక సంఘం నాయకులు

హక్కుల సాధనకు ఐక్యపోరాటాలు చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: న్యాయమైన హక్కులు, డిమాండ్ల సాధనకు రజకులంతా ఐక్య పోరాటాలు చేయాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారపు వెంకటేశ్వర్లు అన్నారు. ఈనెల 29, 30వ తేదీల్లో జనగామలో నిర్వహించనున్న తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్లను మండలంలోని తాటికొండలో రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశ్వర్లు మాట్లాడారు. నాయకులు అక్కినపల్లి సత్తయ్య, వెంకటయ్య, అక్కినపల్లి అంజయ్య, మాజీ సర్పంచ్ సానాది సంధ్యరాజు, పోతరాజు ఐలయ్య, నర్సింహులు, గణేష్ పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: రజకుల ఆత్మగౌరవ హక్కుల కోసం ఐక్యసంఘటనగా నిలువాలని టీఆర్‌ఎస్‌వీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గండిపెల్లి యాకయ్య పిలుపునిచ్చారు. సోమవారం సీతారాంపురంలో ఈ నెల 29న జనగామ జిల్లా కేంద్రంలో తలపెట్టిన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర 3వ మహాసభల కరపత్రాలను సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్‌చే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక వృత్తిదారుల జీవనోపాధి మెరుగు కోసం పాలకవర్గాలు పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ రమేష్, టీఆర్‌ఎస్‌వీఎస్ మండల ప్రతినిధులు నారాయణ, రెడ్డిరాజుల రమేష్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

సంక్షేమమే బీఆర్‌ఎస్ లక్ష్యం



నర్మెట: అన్నివర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి గౌస్ అన్నారు. స్థానిక రజక సంఘ భవన్‌లో సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రంజాన్ కానుకలను పంపిణీ చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. తహసీల్దార్ పారునంది శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, నాయకులు, ముక్కెర రామస్వామి, ఎండి అలీమొద్దీన్, సనాఉల్లా, మగ్దూం అలి, జహీరుద్దీన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం

బచ్చన్నపేట: ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని కరాటే మాస్టర్ పిచ్చెట్టి విక్రమ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడానికి బాలికలు నిర్భయంగా ముందుకు వస్తున్నారని అన్నారు. మహిళలు ఒంటరిగా తిరగాలన్నా భయపడుతున్నారని కరాటే నేర్చుకుంటే వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. ఈ నెల 22న ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో వేద కరాటే అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

పుచ్చకాయలతో ఆరోగ్యం

పాలకుర్తి: పుచ్చకాయలు తింటే ఆరోగ్యంగా ఉంటారని రైతు మహంకాళి శ్రీనివాస్ అన్నారు. సోమవారం గ్రామంలో 110 మంది విద్యార్థులకు తన వ్యవసాయ భూమిలో పండించిన పుచ్చకాయలను రైతు పంపిణీ చేశారు.

బియ్యం అందజేత

జనగామ రూరల్: పసరమడ్లకు చెందిన దూడల పాండు చాతినొప్పితో మృతి చెందాడు. సోమవారం కేజీఎస్ నాయకులు పరామర్శించి బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు.

జయప్రదం చేయండి

దేవరుప్పుల : హైదరాబాద్ హైటెక్ సిటీ శిల్పకళావేదికలో మంగళవారం జరిగే ఫోటోగ్రాఫర్ల సంఘం స్టేట్ ప్లీనరీ సమావేశాలకు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోలి చంద్రప్రకాష్, ప్రధాన కార్యదర్శి వలబోజు శ్రీనివాస్ కోరారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని జీపీ ఆవరణంలో పాలకుర్తి అగ్నిమాపక కేంద్ర అధికారి లేదాళ్ళ దయాకర్ ఆధ్వర్యంలో సోమవారం గ్యాస్ సిలిండర్ ద్వారా అగ్ని ప్రమాదా నివారణ భద్రత చర్యలపై మహిళలకు అవగాహన కల్పించారు.